తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
18 మార్చి 2024
పేజీలు : 08
Follow :

# నేటి నుండి టెన్త్ పరీక్షలు

- భూపాలపల్లి జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలు..
- హాజరుకానున్న 3,547 మంది స్టూడెంట్స్..
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు..
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల18 (సోమవారం) నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను అప్రమత్తం చేసి, పరీక్షాకేంద్రాల్లో తగిన ఏర్పాట్లను చేయించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11మండలాల్లో పదో తరగతి విద్యార్థుల సౌకర్యార్థం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా మండలాలకు చెందిన 3,547 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఉదయం.9:30 గంటల నుండి మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుంది. ఒక గంట ముందు నుండే విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

**20 పరీక్షాకేంద్రాల్లో 200 మంది ఇన్విజిలేటర్లు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరీక్షల నిర్వహణకు అధికారులు, సిబ్బందిని నియమించారు. 20 పరీక్షా కేంద్రాలకు గాను 200మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అదేవిధంగా 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లను నియమించారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్షలు పోలీసుల భద్రతలో జరుగుతాయని, ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో కాకుండా, క్లోజ్డ్ వాహనాలలో భద్రత నడుమ తరలించాలని, పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా,



సురక్షితమైన మంచినీరు, అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందికి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్ తీసుకెళ్లడానికి అనుమతి లేదు. నిశితంగా పరిశీలన చేసిన తదుపరి మాత్రమే ఇన్విజిలేటర్ లను, విద్యార్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతిస్తారు. తనిఖీకి వచ్చే అధికారులకు సైతం సెల్ ఫోన్లకు అనుమతి లేదు.

**పదవ తరగతి పరీక్షలకు ఆంక్షలు..**

పదవ తరగతి పరీక్షలకు ఉన్నతాధికారులు కొన్ని ఆంక్షలు విధించారు. ప్రశ్నపత్రం పై హాల్ టికెట్ నెంబర్ రాయాలని ఆదేశాలిచ్చారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో కాపీయింగ్ నివారణకు గాను అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థికి ప్రశ్నపత్రం ఇవ్వగానే ప్రతి పేజీపై తన హాల్‌టికెట్ నంబర్‌ను రాయాల్సి ఉంటుంది. ప్రశ్నపత్రాలు తారుమారు కాకుండా ఉండటంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక విద్యార్థులు, సిబ్బంది పరీక్ష ముగిసేవరకు పరీక్ష కేంద్రాలను విడిచి బయటికెళ్లరాదని ఆదేశిలిచ్చారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, మిగతా 2లో..

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

- క్షేత్రస్థాయిలో నీటి వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మునిసిపల్ అధికారులతో కలిసి ఆదివారం జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీలోని మంచినీటి వసతులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తాగు నీటి పరిస్థితులపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో ఇంట్లో ఉండే కుటుంబ సభ్యుల సంఖ్య, నీటి వినియోగం, ప్రతీ రోజు నల్లాల ద్వారా నీరు ఎంత సేపు వస్తుందనే విషయాలపై ఆరా తీశారు. బస్టాండ్ సమీపంలో 9 లక్షల లీటర్ల నీటి నిలువ మిగతా 2లో..



## ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణం

**తొర్రూరు, 17 మార్చి (జనం సాక్షి) :** ఎరుకల సామాజిక వర్గ అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి శైలజ కృతజ్ఞతలు తెలిపారు.ఎరుకల సంఘం జిల్లా మిగతా 2లో..

## 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని
- పరీక్షకు హాజరు కానున్న 3088 విద్యార్థులు
- జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**ములుగు ప్రతినిధి,మార్చి17(జనం సాక్షి):** మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో 3088 మంది పరీక్షలు వ్రాస్తున్నారనీ, వారి కోసం 21పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణలో 21మంది చీఫ్ సూపరింటెండెంట్, 22మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు 200మంది ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని, విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవకతవకలు జరగకుండా రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు విద్యార్థులు,పరీక్ష డ్యూటీలలో పాల్గొనే సిబ్బంది మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ లను తీసుకురావడానికి నిషేధించామని, పరీక్ష కేంద్రాల్లోకి ఇతరులు రాకుండా విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందించామని ,వాటిని తప్పనిసరిగా ధరించాలని అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు,సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-50 గంటల వరకు జరుగుతుందని, సైన్స్ పరీక్ష ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాల్ టికెట్స్, పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్ , స్కేల్, షార్పనర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను మాత్రమే తీసుకొని రావాలని అన్నారు.పరీక్ష రాయడానికి ముందు ఓఎంఆర్ షీట్ లోని వివరాలను, పరీక్షా రాసే విద్యార్థినీ, విద్యార్థులు ఇన్విజిలేటర్ ధృవీకరించాలని, ప్రశ్నపత్రం జారీ అయిన వెంటనే, విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్ ను జారీచేయబడిన పశ్నా పత్రముపై విధిగా వ్రాయాలని, అభ్యర్థులు తప్పనిసరిగా ఓఎంఆర్ షీట్ లో మెయిన్ అన్సర్ షీట్ సీరియల్ నెంటర్ ను సంబంధిత గడిలో విధిగా వ్రాయాలని అన్నారు.ప్రధాన జవాబు పత్రంతో అదనపు సమాధాన పత్రం / పార్ట్-బి, గ్రాఫ్, మ్యాప్లను జత చెయాలని, దారంతో గట్టిగా కట్టాలని, పరీక్ష డ్యూటీలో ఉన్న సిబ్బంది, విద్యార్థులు పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్లడానికి అనుమతించబడరని, పరీక్ష సమయంలో,ఒక అభ్యర్థి కాపీయింగ్/మాస్ కాపియింగ్ చేస్తే నిబంధనల ప్రకారం ప్రకారం డిబార్ చేసి తదుపరి పరీక్షలకు అనుమతించబడరని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**స్టేషన్ ఘన్పూర్ , మార్చి17 (జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో 1987- 88 విద్యాసంవత్సరానికి సంబంధించి పూర్వ విద్యార్థు ల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 36 సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో చదివి ఒకచోట చేరిన పూర్వవిద్యార్థిని విద్యార్థులు ఆనాటి మధురస్మృ తులను స్మరించుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నా రు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమా లలువేసి జ్యోతిని వెలిగించారు.అనంతరం ఒక్కొక్కరు గా సహచరులతో,ఉపాధ్యాయులతో ఉన్న అనుబం ధాన్ని పంచుకున్నారు.తాటికొండ పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థులు ఎక్కడో ఉద్యోగాలుచేస్తు,కొంతమం



ది వ్యవసాయం చేస్తు,సివిల్ కాంట్రాక్టర్లుగా, డాక్టర్లుగా, ఉపాధ్యాయులుగా, లెక్చరర్లు గా,వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఒకే వేదికపై కలుసుకొని సహపంక్తి భోజనంచేస్తూ,తాము చదువుకున్న పాఠశాల గదులను గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒక్కొక్కరు వేదిక పైకివచ్చి తాముచదువుకున్న పాఠశాలలో గురువులు చెప్పిన పాఠాలను స్మరించుకొని తోటి విద్యార్థులతో కలిసి ఉన్నరోజులను గుర్తుతెచ్చుకున్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ, వృత్తిరీత్యా పనులు చేసుకుంటూ అప్పుడప్పుడు సేవా కార్యక్రమాల్లో ముం దుండాలని అన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు కలిసి గ్రూప్ ఫోటో దిగి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు హరి ప్రసాద్, అక్కెన పల్లి అంజయ్య, నీల యాదగిరి, అక్కెనపల్లి (పోస్ట్) అంజయ్య, ఏదునూరి వెంకటరాజం,గాజుల రమేష్, చెరిపెల్లి ప్రభాకర్,పోలు సత్యం,మారబోయిన వెంకన్న, ఎర్రబెల్లి చేరాలు, నల్ల వెంకటాద్రి, చెరుపెల్లి ప్రభాకర్, కూర్బాన్ అలీ, ఏదునూరి సమ్మయ్య, మంజుల, ఈ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

**చిట్యాల మార్చి 17 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిషేధిత గుడుంబా సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శాఖహాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారన్న విశ్వాసనేయ సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా గ్రామానికి చెందిన ఓదెల మొగిలి వద్ద ఎనిమిది లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకుని, గుడుంబా తయారు చేస్తున్న మండలంలోని బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాసులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై శాఖహాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం జాని తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం..



**పెద్దవంగర మర్చి 17(జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్యాల గ్రామానికి చెందిన ఎస్ కాలనీ మచ్చ రాములు,భార్య యాకమ్మ, అనారోగ్యంతో ఇటీవల మరణించిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె యాకయ్య,ఈదురు సత్యనారాయణ, ఈదురు చిన్న సైదులు మదర్,ఈదురు పెద్ద యాకయ్య, సోమయ్య,రాంపాక రాములు శ్రీకాంత్, చిన్న వెంకన్న జబ్బూరి యాకయ్య, అందరు కలిసి వారికి కుటుంబ సభ్యులకు 5000 వేలు ఆర్థిక సాయం అందజేశారు.వారు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని విధాల లో అండదండగా ఉంటామన్నారు.

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

- **పూలే, అంబేద్కర్ సేవా రత్న అవార్డులు పంపిణీ చేస్తాం**
- **ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్..**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి విజయవంతం చేయాలని, అదే రోజున మహనీయుల ఆశయ సాధనలో కృషి చేస్తున్న వారిని గుర్తించి పూలే-అంబేద్కర్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను సొసైటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగమల్ల శంకర్ మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం, మహనీయుల ఆశయ సాధన కోసం సొసైటీలో ఉన్న వనరుల మేరకు మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ, వారి జీవిత చరిత్ర గ్రంథాలు, పేద విద్యార్థులకు విద్యా, ఆర్థిక పరంగా ఆదుకోవడం, సామాజికంగా సేవలందించే వారిని ఘనంగా సన్మానించి, అవార్డులు ఉచితంగా అందజేయడమే సొసైటీ లక్ష్యమన్నారు. ఈ జయంతి ఉత్సావాల్లో సొసైటీ సభ్యులు, అంబేద్కర్ వాదులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంబేద్కర్ విద్యార్థి సంఘాలు, కుల, మత, వర్గ తేడా లేకుండా ఈ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ, ఏవైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, జోనల్ కోఆర్డినేటర్ పీక కిరణ్, అధికారప్రతినిధి లింగమల్ల వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి రాంచందర్, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్, కార్యదర్శి ఇందారపు రాకేష్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ జిల్లా నాయకుడు వనపాకల రాజయ్య, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నాయకుడు కర్లపల్లి కిష్టస్వామి పాల్గొన్నారు.

## ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణం

అధ్యక్షుడు పేరబోయిన వీరస్వామి తో కలిసి శైలజ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు కావస్తున్నా ఎరుకల సామాజిక వర్గం నేటికీ అభివృద్ధి చెందలేదని, కనీస వసతులు లేకుండా దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఎరుకల సమస్యలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అనది కాలంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా పోరాడుతున్నప్పటికీ ఏ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పందుల పెంపకం, బుట్టల అల్లకం ద్వారా వచ్చే అరకొర మొత్తంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఎరుకలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు .కార్పొరేషన్ కు రూ. 500 కోట్లు కేటాయించడంతోపాటు, సామాజిక వర్గ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ మల్లయ్య, ఉపాధ్యక్షుడు రాయపురం శ్రీను, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ సావిత్రి, నాగమణి, మానస, మాదగాని రమ, పెద్ద వంగర, మరిపెడ, కేసముద్రం మండల అధ్యక్షులు మాదగాని వెంకన్న, అంగటి రమేష్, వెంకన్న, మహిళ నాయకులు సాలమ్మ, ముత్తిలింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి టెన్త్ పరీక్షలు

షార్ప్నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను అనుమతిస్తారు. సెల్ఫోన్లు సహా ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేధం. పరీక్షల్లో విద్యార్థులు కాపీయింగ్కు పాల్పడితే డిబార్ చేస్తారు. ఇందులో సిబ్బంది పాత్ర ఉంటే వారిపై యాక్ట్ -25, 1997 సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలుంటాయని ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు వెల్లడించారు.

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నెలలో మూడు సార్లు మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని అన్నారు. శుభ్రపరచిన తేదీని ట్యాంక్ ఫిల్లర్ పై వ్రాయడంతో పాటు రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. మంచి నీటి ట్యాంక్ పరిసరాలలో వ్యర్థాలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి పట్టణంలో జోన్ ల వారిగా జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేసిన 6 ట్యాంక్ లను వారానికొక సారి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరిచి పట్టణ ప్రజలకు కలిషితం లేని స్వచ్ఛమైన, పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. వేంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, టి ఏ సునీల్, ఏఈ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక లారీలను పట్టుకున్న కొయ్యూరు పోలీసులు



**మల్హార్, మార్చి 17(జనంసాక్షి):** మండలం లోని మల్లారం గ్రామ సమీపంలో మెయిన్ రోడ్డు ప్రక్కకు ఇసుక కుప్పలు గ్రామ ప్రజలకు దర్శనమిచ్చాయి. శనివారం రాత్రి కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరదిలో ఎలాంటి బిల్లులు లేకుండా ఇసుక ను తరలిస్తున్నా రెండు లారీలను కొయ్యూరు పోలీసులు పట్టుకొని లారీల డ్రైవర్ల మీద అలాగే వెహికల్ ఓనర్ మీద కేసు నమోదు చేసి వాహనాలను సిజ్ చేయడం జరిగింది. మల్లారం తాడి చర్ల రోడ్డు పై పోసిన నాలుగు ఇసుక కుప్పలను తహసీల్దార్ కు అప్పగించానైనది. ఎటువంటి బిల్లులు లేకుండా దొంగ ఇసుక తరలిస్తే ఎలాంటి వ్యక్తులు ఐనా చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## గాండ్ల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ములుగు ప్రతినిధి, మార్చి17 (జనం సాక్షి):** మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్లు ఇచ్చి అన్ని కులాలను ప్రభుత్వం ఆదుకొంది, అదేవిధంగా గాండ్ల కులానికి కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మా కులవృత్తి గానుగల ద్వారా నూనె తీసి అమ్మేవారమని,ప్రస్తుత సమాజంలో యంత్రముల ద్వారా నూనె ఉత్పత్తి జరుగుతున్న సందర్భంలో కులవృత్తి అంతరించిపోయి చాలామంది నిరుపేదలుగా ఉండి కడు బీదరికంలో మగ్గుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

● జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

**వరంగల్ ప్రతినిధి, మార్చి 17(జనం సాక్షి) :** మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి కోరారు. వరంగల్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో 9455 మంది పరీక్షలు వ్రాస్తున్నారనీ, వారి కోసం 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణలో 54 మంది చీఫ్ సూపరింటెండెంట్, 54 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని, విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవకతవకలు జరగకుండా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు విద్యార్థులు,పరీక్ష డ్యూటీలలో పాల్గొనే సిబ్బంది మొబైల్ ఫోన్లు , ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ లను తీసుకురావడానికి నిషేధించామని, పరీక్ష కేంద్రాల్లోకి ఇతరులు రాకుండా విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందించామని , వాటిని తప్పనిసరిగా ధరించాలని అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు,సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9 గంటల30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-50 గంటల వరకు జరుగుతుందని, సైన్స్ పరీక్ష ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాల్ టికెట్స్, పరీక్ష ప్యాడ్, పెన్, పెన్సిల్ , స్కేల్, షార్ప్నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను మాత్రమే తీసుకొని రావాలని అన్నారు. పరీక్ష రాయడానికి ముందు ఓఎంఆర్ షీట్ లోని వివరాలను, పరీక్షా రాసే విద్యార్థినీ, విద్యార్థులు ఇన్విజిలేటర్ ధృవీకరించాలని, ప్రశ్న పత్రం జారీ అయిన వెంటనే, విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్ ను జారీచేయబడిన పశ్నా పత్ర ముపై విధిగా వ్రాయాలని, అభ్యర్థులు తప్పని సరిగా ఓఎంఆర్ షీట్ లో మెయిన్ ఆన్సర్ షీట్ సీరియల్ నెంబర్ ను సంబంధిత గడిలో విధిగా రాయాలని అన్నారు. ప్రధాన జవాబు పత్రంతో అదనపు సమాధాన పత్రం / పార్ట్-బి, గ్రాఫ్, మ్యాప్లను జత చెయాలని, దారంతో గట్టిగా కట్టాలని, పరీక్ష డ్యూటీలో ఉన్న సిబ్బంది, విద్యార్థులు పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్లడానికి అనుమతించబడరని, పరీక్ష సమయం లో, ఒక అభ్యర్థి కాపీయింగ్/మాస్ కాపియింగ్ చేస్తే నిబంధనల ప్రకారం ప్రకారం డిబార్ చేసి తదుపరి పరీక్షలకు అనుమతించ బడరని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలి

● ఎస్సై రఘుపతి




**ఖానాపురం, మార్చి17 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో మండల ప్రజలు ఎన్నికల నియమావళిని పాటించాలని స్థానిక ఎస్సై రఘుపతి అన్నారు. ఎవరు కూడా అనుమతులు లేకుండా ర్యాలీలు ఇతర సమావేశాలు నిర్వహించవద్దని ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ తనిఖీలునిర్వహించడం జరుగుతుందని ఎన్నికల ప్రవర్తన నియమాలిని ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, మార్చి 17 (జనంసాక్షి) :** మండలం లోని కల్ నాయక్ తండాకి చెందిన కాంగ్రెస్ నాయకులు భూక్య వీరస్వామి-సరోజ దంపతుల కుమార్తె రాజేశ్వరి-సతీష్ ల వివాహ వేడుకకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్,దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దులో వాహన తనిఖీలు

**ఖానాపూర్ మార్చి 17 (జనంసాక్షి) :** ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా సరిహద్దు బాదనకుర్తి వద్ద ప్రత్యేకతనికి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్సై లింబాద్రి వాహనాలను తనిఖీ చేశారు. రూ.50 వేలకు మించి నగదును తీసుకువెళ్లిన ట్లయితే నేర పరిగణలోకి తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ అనుసరించి చట్టానికి లోబడి ఉండాలన్నారు. ఏమాత్రం అతిక్రమించినా శాఖా పరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మిత్రుల అండ



**ఖానాపూర్ మార్చి 17 (జనంసాక్షి):** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని అదిలావర్పూర్ గ్రామానికి చెందిన సల్ల రాజు కుటుంబానికి మృతుని చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. ఆదివారం మృతుడు రాజు భార్య జ్యోతి కి మిత్రబృందమంతా కలిసి 25500/- నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఎలాంటి కష్టం వాటిల్లకుండా తోడుగా ఉంటామని అన్నారు. ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి వచ్చి పక్షం రోజుల్లోనే గుండెపోటు తో మృతి చెందడం బాధాకరమని మిత్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి



**చెన్నారావుపేట, మార్చి 17 (జనంసాక్షి) :** సమాచార హక్కు పరిరక్షణ కమిటీ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి మల్లస్వామిని ఏకగ్రీవంగా నియమించినట్లు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపు శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా గతంలో పనిచేసిన కూస సుదర్శన్ పటేల్ వరంగల్ జిల్లా అసెంబ్లీ ఇన్చార్జిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం నాడు మండల కేంద్రంలోని సహకార సంఘంలో జరిగిన సమావేశానికి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి మన్యం వీరేందర్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ యాకూబ్ లు హాజరై మాట్లాడుతూ ఈనెల 21న హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో జరిగే సమాచార హక్కు పరిరక్షణ కమిటీ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యాచకుడు మృతి

**తొర్రూరు, 17 మార్చి (జనం సాక్షి) :** ఓ యాచకుడు మృతి చెందిన సంఘటన తొర్రూరు మున్సిపాలిటీలో ఆదివారం చోటుచేసుకుంది గత 2 నెలలుగా ఓ యాచకుడు తొర్రూరు పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ కూలి పని సాగిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఆదివారం యాచకుడు మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది సంఘటనస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత 2 నెలల నుండి ఒక యాచకుడు తొర్రూర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ బిక్షాటన. కూలి పని పోతు జీవనం కొనసాగిస్తున్నాడని అన్నారు. విషయం తెలుసుకున్న మేము ఘటనాస్థలికి చేరుకుని మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్. మెడికల్ డిపార్ట్మెంట్ సహకారంతో యాచకుడి మృతదేహాన్ని తొర్రూర్ పోస్టుమార్టం సెంటర్ కు చిరునామా నిమిత్తం తరలించామన్నారు అదేవిధంగా ఓ యాచకుడు మృతి పట్ల స్పందించిన మున్సిపాలిటీ సిబ్బందికి పోలీసు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్. సి హెచ్ ఓ రాజ్ కుమార్. వార్డ్ ఆఫీసర్ ఆఫీసర్ దేవేందర్. బిక్షపతి. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధులు సీతయ్యకు నివాళి



**దోర్నకల్, మార్చి 17(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు వల్లభనేని సీతయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు వల్లభనేని సీతయ్యేది రాజయ్య రాజకీయ కుటుంబ నేపథ్యం కావడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్, దోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్, కేంద్ర మాజీ మంత్రివర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్. వారి వెంట వివిధ పార్టీలకు చెందిన జిల్లా, మండలాల నేతలు బొమ్మన అశోక్ కుమార్, ఉప్పునపల్లి శ్రీనివాస్, తాళ్లూరి గంగాధర్, తాళ్లూరి హనుమ,మాదా శ్రీనివాస్, బిక్కసాని రామకృష్ణ, బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాలా సుశీల్ కుమార్ జైన్, మేదరమెట్ల సత్యం, కర్ల చిలకా రెడ్డి, అంకతి హనుమయ్య తదితరులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఏకలవ్య సంఘం బాధ్యులు



**చెన్నారావుపేట, మార్చి 17 (జనంసాక్షి) :** చెన్నారావుపేట మండల ఏకలవ్య సంఘం బాధ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని వారి స్వగృహానికి వెళ్లి పుష్ప గుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మధవరెడ్డికి చెన్నారావుపేట మండల కేంద్రంలో ఉండబడిన ఏకలవ్య కుల సంఘం భవన నిర్మాణం అసంపూర్తిగా ఉందని,కుల సంఘానికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి ఏకలవ్య కుల సంఘం భవన నిర్మాణానికి కృషి చేయాలని చెన్నారావుపేట మండల ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విన్నవించగా సానుకూలంగా స్పందించారని చెన్నారావుపేట మండల అధ్యక్షులు పులిశెరు జంపయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్ లు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం సభ్యులు పులిశెరు రాజేందర్, పులిశెరు వెంకటేష్, పల్లకొండ మల్లయ్య, సారయ్య, నర్సయ్య,సురేష్, సాంబరాజు, కట్ట రాకేష్ లు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

## 392 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు

**నల్లబెల్లి మార్చ్ 17 (జనం సాక్షి):** నేడు జరగబోయే పది పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలపై జనం సాక్షి ప్రతినిధి వివరణ కోరగా సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. మండలంలో మొత్తంగా మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 392 మంది విద్యార్థులు పరీక్షలు రాయను న్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 98 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ రుద్రగూడెం పాఠశాలలో 94 మంది విద్యార్థులు, మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేసామన్నారు. సీసీ కెమెరాలు, మంచినీటి సౌకర్యాలతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు మాస్ కాఫింగ్ కు పాల్పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఒత్తిడిని అధిగమించి పరీక్షలు రాసి ఉన్నత ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.

# ఎన్నికల నియమావళి పాటించాలి

## ఎస్ఐ జి.ప్రసాద్



**టేకుమట్ల.మార్చి17(జనంసాక్షి)** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మం డల ప్రజలు ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని టేకుమట్ల మండల ఎస్ఐ జి .ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవ రూ కూడా అనుమతి లేకుండా ర్యాలీలు,ఇతర సమావేశాలు నిర్వహించవద్దని ఎస్ఐ సూచిం చారు.ఎన్నికల నేపథ్యంలో మండల పోలీసుశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రూ.50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్తే అందుకు సంబంధించిన వివరాలను చూపించాల్సి ఉంటుందని ఎస్ఐ అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు అన్ని ఏర్పాటులు చేయడం జరుగుతుందని,సోషల్ మీడియా పై పోలిసుశాఖ ప్రత్యేక నిఘా ఉంటుందని,ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు.

# ముత్తినేని వీరయ్య కు సన్మానం



**వరంగల్ ఈస్ట్, మార్చి 17 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మెన్ గా ఎన్నికైనా ముత్తినేని వీరయ్య వర్మ కి మా నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులహక్కుల కోసం , దివ్యాంగుల సంక్షేమం కోసం ,దివ్యా ంగుల సమస్యల పరిష్కారం కోసం, తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప పోరాట యోధు డు,విద్యావేత,ఇన్ని చేసిన మీరు సామాజికంగా రాజకీయంగా ఎదగాలని భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని మా నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం.వరంగల్ జిల్లా తరుపును మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజీమ్,సంఘ వ్యవస్థాపకులు రాజేందర్,జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి,ప్రదాన కార్యదర్శి గై సతీష్,మరియు జీల కోశాధికారి బత్తిని రాజు,మరియు కమిటి సభ్యుల తరుపున ప్రత్యేక శుబాకాంక్షలు.

# కుమ్మరి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి

## జిల్లా అధ్యక్షులు గంగాధర్



**నిర్మల్ బ్యూరో, మార్చ్17,జనంసాక్షి,,** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కులా లకు కార్పొరేషన్ లు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు బీసీ కులాలలో కేవలం 14 కులాలకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరమనీ కుమ్మరి జాగృతి నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్ అన్నారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవనం గడిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మరులు ఆర్థికంగా ఎంతో వెనుకబడి, వృత్తిని నమ్ముకుని దుర్భర జీవనాన్ని గడిస్తున్నారన్నారని, కుమ్మరి వృత్తికి నూతన సాంకేతికరణ జోడిం చనట్ల యితే వృత్తి కనుమరుగయ్యే అవకాశం ఉన్నం దున కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని కుమ్మరులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

# విప్లవ శ్రామిక వర్గ ఉద్యమానికి మార్గదర్శి కామ్రేడ్ లింగమూర్తి



**వరంగల్ ఈస్ట్, మార్చి 17 (జనం సాక్షి)** విప్లవ శ్రామిక వర్గ ఉద్యమానికి కామ్రేడ్ లింగమూర్తి అలియాస్ రామారావు మార్గదర్శి అని ఐఎఫ్టియు జాతీయ కమిటీ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు ఈరోజు ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ నాయకులు , కూరపాటి లింగమూర్తి అలియాస్ రామారావు సంతాన సభ నగరంలోని 26వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిందిముందుగా కామ్రేడ్ లింగమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారుఅనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరంగల్ నగరంలో వివిధ కార్మిక ఉద్యమాల్లో పనిచేస్తూనే విప్లవ కార్మిక సంఘాల నిర్మాణానికి కృషి చేశారని ఆయన తెలిపారు ప్రభుత్వ నిర్బంధాన్ని పేర్కొని అనేకసార్లు జైలుకెళ్లాడని పోలీసుల చిత్రహింసలు భరించి ఇతర ప్రజా ఉద్యమాల నిర్మాణానికి కొరకు పని చేశారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇప్ప జాతీయ కమిటీ నాయకులుగా ఎదిగారని అనారోగ్య కారణంగా ఇటీవల మరణించారని ఆయన తెలుపుతూ దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తున్నదని వాటిని కాపాడుకొనుటకు బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణం చేయడమే కామెడీ లింగమూర్తికి మనం అందించే ఘన నివాళి అని ఆయన అన్నారు రోజురోజుకు పెరుగుతున్న బ్రాహ్మణీయ హిందుత్వ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని కామ్రేడ్ లింగమూర్తి అందించిన శ్రామిక వర్గ దృక్పథంతో మనమంతా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారుఇంకా ఈ సభలో ఐఎఫ్టియు జాతీయ కమిటీ సభ్యులు మోహన్ ఎండి రాశుద్దిన్ రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ జడ సీతారామయ్య అనురాధ, లు మాట్లాడరుఈ కార్యక్రమంలో లింగ మూర్తి కుటుంబ సభ్యులు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఏఐకేఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వీరభద్రుని దర్శించుకున్న మానుకోట బిజెపి పార్లమెంట్ అభ్యర్థి

## మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్

### పార్లమెంటు ఎన్నికల్లో మానుకోట గడ్డపై కాశయం జండా ఎగురవేస్తాం





**.డోర్నకల్/కురవి, మార్చి 16 (జనం సాక్షి)**మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ కురవి మండల కేంద్రంలోని కొలువై ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామిని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలన భారతీయులందరూ గౌరవించే విధంగా ఉందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నా రాజకీయ అనుభవం గౌరవించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట భారత జనత పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా నాకు టికెట్ రావడం చాలా గర్వంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలందరూ సమిష్టిగా కష్టపడి బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ పిలుపునిచ్చారు. ఎంపీ టికెట్ వచ్చిన తర్వాత మొదటిసారి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భాగ ంగా స్వామి వారిని దర్శించుకోవడం మహాభాగ్యమని ఆయన వెంట జిల్లా అధ్యక్షులు వై.వి రావు , పార్లమెంట్ ప్రభారి వెంకట్ నారాయణ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రాంచందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొనతం పెంటయ్య, కురవి మండల అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజు, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, చెల్పూరు వెంకన్న , మాజీ మండల అధ్యక్షులు బద్రి గౌడ్, రాష్ట్ర నాయకులు కే సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కోడి రామకృష్ణ, బుక్క శంకర్ రావు, మాలోతు వెంకన్న, కృష్ణ, దిలీప్ బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారికి పార్టీలో ఆహ్వానం

## జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్



**డోర్నకల్, మార్చి 16(జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని ముల్క లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వేరే పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో వచ్చే వారందరు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు నియమ నిబంధనల కట్టుబడి ఉండాలి,గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటది.అదేవిధంగా నూతనంగా వచ్చే వారి స్థాయిని బట్టి వారికి ప్రాధాన్యత ఉంటుంది.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పాత,కొత్త అనే బేధాలు లేకుండా సమిష్టిగా పని చేసి పార్లమెంట్ పరదిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజవర్గాల కంటే డోర్నకల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో వచ్చే విధంగా అందరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్థానాలు కంటే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజవర్గ అభ్యర్థి పోరీక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారు అని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# గుండెపోటుతో జిపి కార్మికుడు మృతి



**దంతాలపల్లి మార్చి 17(జనం సాక్షి)** గుండెపోటుతో జిపి కార్మికుడు మృతి చెందిన ఘటన దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకెళితే కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (66) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు గ్రామపంచాయతీలో జిపి ట్రాక్టర్ డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎండలో సైతం పనిచేసి ఇంటికి వచ్చిన తర్వాత అస్వస్థతకు గురై మృతి చెందాడు.

# పార్లమెంట్ ఎన్నికల సజావుగా నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి


## రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో, మార్చి 17 (జనం సాక్షి)** భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కోరారు .ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.వరంగల్-15 ఎస్సి పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట్, భూపాలపల్లి 7 అసంబ్లీ సెగ్మెంట్స్లలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 18 లక్షల 16 వేల 543 మంది ఓటర్లు, 977 మంది సర్వీస్ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తయిందని, పోలింగ్ సిబ్బంది మొదటి రెండవ, తుది, రాండమైజేషన్ పార్లమెంట్ పరిధిలో ఉన్న మొత్తం ఎన్నికల సిబ్బంది తీసుకొని చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ,నెంబర్ , 0870 2530811కాల్ సెంటర్ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారంతెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, డి.పి.అర్. ఓ . ఆయుబ్ అలీ, ఆర్డీఓ లు సిదం దత్తు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

# రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**వరంగల్ బ్యూరో , మార్చి 17 (జనం సాక్షి)** ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పలు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్ని కల సంఘం నుంచి ఏప్రిల్18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుందని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏప్రిల్ 25వ తేదీ ఆఖరి గడువు అని, 26న నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. మే 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. వరంగల్ పార్లమెంటుకు సంబంధించి హనుమకొండ జిల్లాలో రెండు నియోజకవర్గాలు (వరంగల్ పశ్చిమ, పరకాల ) ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వహణకు నలుగురు ఏఆర్వోలను నియమించినట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గంలో మొత్తం 239 పోలింగ్ కేంద్రాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పరకాల నియోజకవర్గంలో రెండు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల అరవై ఆరు మంది ఓటర్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రెండు లక్షల 81 వేల 798 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో చేరేందుకు నామినేషన్లు వేసే రోజు వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 50వేల రూపాయలలోపు నగదు దొరికితే వాటికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలను ఉన్నట్లయితే వాటిని వదిలేస్తారని, 50వేల పైబడి 10 లక్షల రూపాయల నగదు వరకు తీసుకెళ్తు తనిఖీ బృందాలు పట్టుకున్నట్లయితే నియమించిన జిల్లా అధికారుల కమిటీ సంబంధిత పత్రాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారుఎన్నికల ఫిర్యాదుల కోసం 1800 425 1816 మరియు 1800 425 1126, 1950 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై ఉన్న పోస్టర్లు, కరపత్రాలు, కటౌట్లు, హోర్డింగ్లను 24 గంటలలోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న వాటిని 72 గంటల్లోపు తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు మూడు కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయని, 10 కంపెనీల వరకు కేంద్ర బలగాలు వస్తాయన్నారు. కేంద్ర బలగాలతో సమస్యాత్మక ప్రాంతాలలో రూట్ మార్చ్ ( కవాతు)ను నిర్వహిస్తున్నట్లు తెలిపారుఅడిషనల్ కలెక్టరు ట్రైనీ కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఉద్యోగుల బదిలీలు



**మల్హర్, మార్చి 17(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల లోని తహసీల్దార్ కార్యాల యంలో నలుగురు రెవిన్యూశాఖ అధికారులు బదిలీ పై పలిమేలా మండలానికి వెళ్లినట్లుగా తహసీల్దార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆర్ఐ జి. సరిత పలిమేల మండలం తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ గా, నారా మధుకర్ జూనియర్ అసిస్టెంట్ గా మహాముత్తారం తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ధరణి ఆపరేటర్ వెంకటేష్ మహాదేవ్ పూర్ కు మండలానికి బదిలీ అయ్యారు.వీరి స్థానంలో మల్హర్ మండలం ఆర్ఐ గా రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ గా కీర్తన,తహసీల్దార్ కార్యాలయం లో సభర్డినేట్ గా మల్లేష్, ధరణి ఆపరేటర్ గా సంతోష్ మండల తహసీల్దార్ కార్యాలయా నికి బదిలీ పై ఇక్కడికి వచ్చారు అని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరిక్ష ప్యాడ్ల పంపిణీ

## కబడ్డీ అసోసియేషన్ నర్మెట అధ్యక్షులు మొహన్ నాయక్

## కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సంఘం నేత అఖిల్ మాల



**బచ్చన్నపేట మార్చ్ 17( జనం సాక్షి)**పదవ తరగతి చదువుతున్న కబడ్డీ క్రీడాకారులకు పరీక్షల సందర్భంగా నర్మెట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మొహన్ నాయక్ తన సొంత ఖర్చులతో పరీక్షలకు అవసరమయ్యే ప్యాడ్స్ తో పాటు సామగ్రిని విద్యార్థి సంఘం నేత అఖిల్ మాలతో కలిసి ఆదివారం అందజేశారు. అనంతరం దాత మొహన్ నాయక్ విధ్యార్థులతో కలిసి మాట్లాడుతూ.విద్యార్థులు అందరు కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి మార్కులు సాధించాలని అలాగే యువత ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుతో పాటు అటలల్లో కూడా ఉండాలని దానికి గాను తమ వంతు సహకారం అందించడానికి ఎప్పటికి సిద్దమన్నారు .విద్యార్థి నేత అఖిల్ మాల మాట్లాడుతూ విద్యార్థులకు తమ వంతు సహకారంగ పరీక్షలకు అవసరమయ్యే సమాగ్రిని అందించడం చాల మంచి ఆలోచన అని మొహన్ నాయక్ కు బచ్చన్నపేట యువత తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయి లో ఉండాలని సూచించారు అనంతరం విద్యార్థులు మొహన్ నాయక్ కు ప్రతేక ధన్యవాదాలు తెలియజేశారు. సురేందర్. దాచేపల్లి అభి. రాకేష్. రవి.విద్యార్థులు ఉన్నారు

# కత్తెరసాల మల్లన్న దేవాలయానికి పోటెత్తిన భక్తుల కు అసౌకర్యాలు



**చెన్నూర్, మార్చి, 17 (జనం సాక్షి)** మండలంలోని కత్తెరసాల మల్లన్న స్వామి దేవాలయానికి ఆదివారము వందలాదిగా తరలివచ్చి మొక్కులు అసౌకర్యాల మధ్య చెల్లించడం జరిగింది. దేవాలయ సిబ్బంది అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోక విద్యుత్ పవర్ లేక త్రాగునీరు లేక పూజల సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఒక ప్రక్కన విద్యుత్ శాఖ అధికారులు ముందు రోజు నుండి పవర్ అంతరాయం ఉంటుందని తెలిపినప్పటికిని కనీసం తాగునీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంకులు ఏర్పాటు అయినా చేయకుండా భక్తులను దేవాదాయ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు

# పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

## సీఐ బంధం ఉపేందర్ రావు



**డోర్నకల్,మార్చి 17(జనం సాక్షి)** నేటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని డోర్నకల్ సీఐ బంధం ఉపేందర్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డోర్నకల్ పట్టణ కేంద్రంలోని మొత్తం 3 పరీక్ష కేంద్రాలు జడ్పీహెచ్ఎస్, బ్రిలియంట్,నిర్మల హై స్కూల్ లు ఉన్నట్టు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందేగా చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు 144 సెక్షన్ అమలతో పాటు, పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వచ్చేముందు బ్రేక్ ఫాస్ట్ చేసి రావాలన్నారు. ఎవరైనా నిబంధనలు అధికమిస్తే వారిపై చట్టరీత్యమైన చర్య తీసుకోబడువుతుందని సిఐ బంధ ఉపేందర్ రావ్ తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పిన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్



**పెద్దవంగర మర్చి 17(జనం సాక్షి )**పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శుభ ఆశీస్సులతో శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్. తెలియజే శారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాటాడుతూ.పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు ఎన్నో ఆశలు ఆశయాలతో ఈ పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు రాయడం జరుగుతుంది విద్యార్థిని విద్యార్థులంతా అందరూ పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తారు ఎలాంటి భయాలకు లోను కాకూడదు భయపడితే చదువుకున్నది మరిచిపోతారు భయాన్ని మనమే భయపెట్టే విధంగా పరీక్షలు రాయాలి రాస్తారు విజయం మీదే అంతే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపురం వినోద్, వెంకన్న, శ్యామ్, అనిల్, యాకయ్య, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని జంతువు దాడిలో లేగదూడ మృతి



**జనంసాక్షి తరిగొప్పుల 17**తరిగొప్పుల మండల కేంద్రం లోని బోత్తలపర్రే గ్రామంలో గుర్తు తెలియని జంతువు దాడలో లేగ దూడల మృతి చెందిన ఘటన మండలంలోని ఆది వారం రోజు చోటుచే సుకు ంది గ్రామానికి చెందిన ఉడుత ఐలయ్య అనే రైతు ఆదివారం రోజువారీగా భావి వద్ద పనులకు వెళ్లి పని పూర్తిచేసుకుని పశువులను యధావిధిగా కట్టివేసి ఉదయం బావి దగ్గరకు వెళ్లి చూడగా అర్ధరాత్రి గుర్తు తెలియని జంతువు దాడిలో మరణించినట్లు తెలిపారు. చంపేస్తున్న జంతువు హైనా అని అనుమానస్పందంగా ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి పట్టించుకునే పాపాన లేదని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రామప్ప జర్నలిస్ట్ సొసైటీ ఎన్నిక



**వెంకటాపూర్(రామప్ప)మార్చి17(జనం సాక్షి):-** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో హౌసింగ్ సొసైటీ కోసం రామప్ప జర్నలిస్టు సొసైటీనూతన అధ్యక్షులు, ఉపాధ ్యక్షులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.రామప్ప జర్నలిస్ట్ సొసైటీ గౌరవ అధ్యక్షులు రామిడి కృష్ణారెడ్డిముఖ్య సలహాదారు దేశిని మహేందర్ ఎన్నిక కాగా, అధ్యక్షులు భేతి సతీష్,ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి శివ,కోశాధికారి నూనె నరేష్, ఉపాధ్యక్షులు- కేతిరి బిక్షపతి,ఉపాధ్యక్షులు ఒద్దుల మురళి,కార్యవర్గ సభ్యులు-గుణగంటి హరీష్,దండేపల్లి సారంగం,మామిడి శెట్టి ధర్మతేజ,గోరంట్ల విజయ్ కుమార్,ఎండి రఫీ,ఆలుగొండ రమేష్,పిల్లల మరిరాము,గట్టు ప్రశాంత్ తదితరులను కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది. పలు నియమ నిబంధనలతో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# రాంనగర్,ముత్తారం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొనగిరి సుదర్శన్రెనుకుంట్ల ప్రసాద్



**భీమదేవరపల్లిబీమార్చి17(జనం సాక్షి)** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయడానికి సిద్ధమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పేర్కొన్నారు, భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ అందులో భాగంగా భీమదేవరపల్లి మండల కన్వీనర్ బోల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో కమిటీలు వేస్తూ ఆదివారం రాంనగర్, ముత్తారం, గ్రామాలలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీలు వేయడం జరిగింది. రాంనగర్ అధ్యక్షులు బొనగిరి సుదర్శన్, ఉపాధ్యక్షులు కనకం సంపత్, ప్రధాన కార్యదర్శి వెంగెల పోచయ్య , గౌరవ సలహాదారుడు కనకం నరేశ్,నూనె రవి,డప్పు సృజన్,డప్పు కృష్ణ,వెంకన్న,శంకర్,ప్రశాంత్. ముత్తారం అధ్యక్షులుగా రెనుకుంట్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మ్యాక స్వామి ఉపాధ్యక్షులు రేనుకుంట్ల విద్యాసాగర్,కోశాధికారి పారునాందుల మహేందర్, కార్యదర్శి కడారి ప్రభాస్,ప్రచార కార్యదర్శి తాడురి నిరంజన్, తాడురీ చిరంజీవి ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం భారతదేశ ప్రజలే నా పిల్లలుగా భావించి భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈరోజు మనం సమాజంలో ఈ స్థితిలో ఉన్నామంటే అంబేద్కర్ పెట్టిన భిక్షే అని వివరించారు అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పురుషునికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, కన్వీనర్ బొల్లంపల్లి రాజు కో కన్వీనర్ కొమ్ముల రవీందర్,సుంచు రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ వైద్యుడికి గాయాలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపీ వైద్యుడికి తీవ్ర గాయాలైన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రం సమీపంలోని జంగేడులో ఆర్ఎంపి గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఏమకొండ సాంబయ్య పనినిమిత్తం జిల్లాకేంద్రానికి ద్విచక్రవాహనంపై వచ్చాడు. ఈ క్రమంలో అంబేద్కర్ సెంటర్ వద్ద లారీకి తాకి కింద పడడంతో లారీ వెనుక టైర్ల కింద సాంబయ్య కాళ్లు పడిపోగా లారీ వెళ్లిపోయింది. దీంతో సాంబయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. బాధితుని కుమారుడు భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆర్ఎంపి సీనియర్ వైద్యుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబయ్య లారీ ఆక్సిడెంట్ లో గాయపడి హనుమకొండలోని గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ వైద్యుల అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చేపూరు రాజేందర్ లు బాధితున్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.

# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు

## పరీక్ష కేంద్రాల చుట్టుప్రక్కల జిరాక్స్ షాప్స్ ముసివేయాలి



**ములుగు ప్రతినిధి,మార్చి17(జనం సాక్షి):-**మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు,విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా ఎస్పి కోరారు. జిల్లాలో 3088 మంది పరీక్షలు వ్రాస్తున్నారనీ, వారి కోసం 21పరీక్షా కేంద్రాల వద్ద 250 మంది పోలీస్ అధికారులు సిబ్బంది పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని, విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద అవకతవకలు జరగకుండా రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్ష కేంద్రంలోకి ఎవరికి కూడా మొబైల్ ఫోన్లు అనుమతించబడవు.ఒక అభ్యర్థి కాపీయింగ్/మాస్ కాపియింగ్ చేస్తే నిబంధనల ప్రకారం ప్రకారం డిబార్ చేసి తదుపరి పరీక్షలకు అనుమతించబడరని తెలియచేసారు.విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని. మంచి మార్కులతో ఉత్తీర్ణత అయ్యి తీసుకురావాలని కోరారు.

# సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సేర్చ్





**భైంసా మార్చ్ 18 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ లో జిల్లా ఎస్పీ భైంసా ఏఎస్పీ ఆదేశాల మేరకు భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సరైన వాహన పత్రాలు లేని 86 బైకులు,3 ఫోర్ వీల్లర్లు,2 ఇసుక ట్రాక్టర్లు స్వాదీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి, ఎవరైనా కొత్తవ్యక్తులు గానీ, నేరస్తులు గానీ వచ్చిషెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం అలాగే నేరాల నియంత్రణ, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు. సైబర్ నేరాలు అలాగే రోడ్డు భద్రత గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్క వాహన దారుడు తప్పని సరిగా సరైన వాహన పత్రాలను కల్గి ఉండాలని తెలిపారు.

# సీసీ కెమెరాల

## ఏర్పాటుపై సమావేశం

**ఖానాపూర్ మార్చి 17 (జనంసాక్షి)**పట్టణ పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుపై స్థానిక వాణిజ్య, వ్యాపారులతో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు సిఐ సైదారావు తెలిపారు. ఈ సందర్భంగా పాత కెమెరాల పునరుద్ధరణ, కొత్త కెమెరాల ఏర్పాట్లపై చర్చించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే పట్టణంలోని ప్రధాన కూడల్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై జి.లింబాద్రి తో పాటు వ్యాపారులు ఉన్నారు.